సిమ్లాసభ భగ్నమైతే—
—5-వ పేజీ

మూడేళ్లు సెలవుగా
కాంగ్రెస్ కార్యవర్గసమావేశం
—3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316422

The Andhra Patrika, Madras. } Regd. No: 1118 Vol 32. FRI DAY, 22nd June, 1945. No. 69. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

నిమ్నజాతులకు
ఆంధ్ర నాయకుల ఉద్బోధ
—6-వ పేజీ

విషప్రయోగంపల్ల
హిట్లర్ మరణం
—3-వ పేజీ

వేవెల్ ప్రతిపాదనల భవిష్యత్తు: కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశం

సిమ్లాసభ ఫలితం ఏమవుతుంది?

సిరియాలో మళ్లీ పోరాటం

టర్కీ సరిహద్దున సిరియన్లపై ఫ్రెంచివారి కాల్పులు

బీరట్, జూన్ 20: వాయవ్య సిరియాలో టర్కీ సరిహద్దున ఉన్న జెబెల్లిన్‌లో ఇవ్వాళ సిరియన్లకూ ఫ్రెంచివారికీ పోరాటం ప్రారంభమయిందని తెలుస్తోంది. స్థానికులు కొందరు ఫ్రెంచివారిపైన రాళ్లు విసిరి పారిపోతుండగా ఫ్రెంచిసైన్యాలు తుపాకులు పేల్చడంతో ఈ పోరాటం ప్రారంభమైందట.

ఈ వార్తే నిజమైతే ఫ్రెంచివారి చర్య జనరల్ డి గాలు చేసిన ఉత్తరువుకు విరుద్ధమని బ్రిటిష్ సైనికాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఆత్మరక్షణార్థంమాత్రమే ఫ్రెంచివారు కాల్పులకు పూనుకోవాలని డి గాలు ఉత్తరువు చేశాడట.

బ్రిటన్ ప్రాన్సు ఒడంబడిక అవసరం

రెండు రోజులుగా సిరియా లెబనాన్ దేశాల విషయమై చర్చ జరుపుతున్న ఫ్రెంచిసలహాసంఘంవారు, బ్రిటన్ ఫ్రాన్సు లమధ్య ఒడంబడిక నిమిత్తం ఫ్రెంచిప్రభుత్వం ఎక్కువగా కృషిచేయాలని సలహా ఇచ్చారు.

బెల్జియం ప్రతిష్టంభన

పరిష్కారానికి ప్రజాసమ్మతి తీసుకోవడమే మార్గం

లండన్, జూన్ 20: బెల్జియంలో ఏర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభనను ప్రజాసమ్మతి కై కొనాలన్నారా పరిష్కరించుకోవడం సంచరి డాక్టర్ ఆష్లీ బాన్ ఆకర్ మంత్రివర్గసభ్యు డొకాయన సూచించాడు. లియోపాల్డు రాజునకు వ్యతిరేకంగా దేశమంతటా విరివిగా ప్రదర్శనాలు జరుపవలసిందన్న కమ్యూనిస్టుల ప్రకటనను పురస్కరించుకొని ఈయన ఈసూచన చేశాడు.

దేశంలోని బహుళ సంఖ్యాకుల అభిమతం వెల్లడిఅవడానికి అదొక్కటే సరైన పద్ధతని అతడన్నాడు.

కాలనీల స్వపరిపాలన

ఫ్రిస్కో సభ నిర్ణయం

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 20: కాలనీల స్వపరిపాలనకు సంబంధించిన ప్రధానమైన పీఠికలు ఫ్రెంచివారు రాయబోతున్నారు:

ఫ్రిస్కో సభలో సమావేశమైన సంయుక్త రాష్ట్రాలవారి వశమందుండే కలనీ రాజ్యాలు సరైనదారి సూచించేరాజ్యాల విషయములో సంయుక్త రాష్ట్రాలవారు ధర్మకర్తృత్వాధికారము ఏర్పాటుగా నిర్వహించవలెననే విషయమై ఆలోచించుటకు ధర్మకర్తృత్వ నిర్వచన కమిటీలో యీ క్రింది రీతిగా తీర్మానింపబడింది.

[illegible]

మహాత్ముని లోకనబడే ఆశాభావం మిగతవారిలో కనబడడంలేదట

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

బొంబై, జూన్ 20: ఇక్కడికి వచ్చిన నాయకులలో— వీరిలో కొంతమంది కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు కూడా వున్నారు — మీ విలేఖరి సంప్రదించగా, సిమ్లా సమావేశం ఫల ప్రదమవుతుందని గాంధీజీకి వున్నంత ఆశ వర్కింగ్ కమిటీ సభ్యులకు లేనట్లు తెలియవస్తున్నది. భూలాభాయి దేశాయిగారు, రాజగోపాలాచారిగారు, ఈ సాయంత్రం మహాత్మునితో దీర్ఘ సంభాషణలు జరిపారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్ర ప్రసాద్‌గార్లతో కూడా వీరు ఉభయులూ ఒంటరిగా మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న సన్నాహాలకు కాంగ్రెసు సంస్థ తన పాతవిధానాన్నే అనుసరించి దూరంగా వున్నందువల్ల ప్రయోజనమేమి లేదని వర్కింగ్ కమిటీ సభ్యులు అభిప్రాయపడు చున్నట్లు తెలియవస్తున్నది. కాంగ్రెసు పాల్గొనక పోవడం ప్రభుత్వాన్ని బలపరచడమే అవుతుందని వీరి ఉద్దేశం. కాంగ్రెస్ మహాసంస్థ యావద్భారత జాతికి సంబంధించిన సంస్థ అని గుర్తించడానికి ప్రభుత్వం ఇష్టపడడంలేదు. ఇందువల్ల కాంగ్రెస్ నాయకులకు ఆశాభంగం కలుగుతున్నది. ముస్లిములకు, సవర్ణ హిందువులకు సమాన ప్రాతినిధ్యం వుండాలని వైస్రాయి చేసిన సూచనపట్ల వీరు ప్రతికూలంగావున్నారు. కాంగ్రెస్ ప్రతినిధులు కూడా వైస్రాయి కార్యవర్గంలోచేరి కాంగ్రెసేతరులతో చేరి పనిచేయడం ప్రారంభించగానే, చాలాభేదాభిప్రాయాలు తొలగి పోతవని భూలాభాయి దేశాయిగారు, రాజగోపాలాచారిగారూ జెబుతున్న వాదనతో కాంగ్రెస్‌వారు ఏకీభవించే సూచనలు కనిపిస్తున్నవి.

కాని హిందూ, ముస్లిం సమాన ప్రాతినిధ్య సమస్య విషయంలో మాత్రం వీరు సమాధాన పడలేక పోతున్నారు. ప్రభుత్వంవారూ, జిన్నాగారు కూడా ఈ విషయంలో చాలాపట్టుదలగా వున్నట్లే స్పష్టమవుతున్నది. రాష్ట్రపతి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, డాక్టర్ పట్టాభి రేపు (21-వ తేది) ఉదయానికి గాని ఇక్కడకిరారు. వారి రాకకోసం మిగత వారందరూ ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఇక్కడికి వచ్చిచేరిన వర్కింగ్ కమిటీ సభ్యులు,—పండిట్ నెహ్రూ చేరారు— గాంధీజీ ఈ సాయంత్రం ఇష్టాగోష్ఠి జరిపారు. 1942 ఆగస్టులో అరెస్టయిన తర్వాత వీరందరూ కలుసుకోవడం ఇదె మొదటిసారి. బొంబైలో వర్కింగ్ కమిటీ సమావేశం పూర్తిఅయిన తర్వాత, కమిటీ సభ్యు లందరూగాని, లేక కొంత మందేగాని తిరిగి సిమ్లాలో సమావేశం కావచ్చు. వైస్రాయితో గాంధీజీ ఇంటర్‌వ్యూ పూర్తి అయిన తర్వాత గాని ఈ సిమ్లా సభ జరుగదు.

'ఆనాటి గజేంద్రుని అవస్థను మించిన దురవస్థలో వున్నాము'

ప్రార్థనప్రాధాన్యం: బొంబైలో మహాత్మునిప్రసంగం

బొంబాయి, జూను 20: ఈ నాడు దైవప్రార్థనానంతరము గాంధీ మహాత్ముడు ఈవిధముగా ప్రసంగము చేసినాడు.

"రాజప్రతినిధి పథకాన్ని కొందరు అంగీకరిస్తున్నారు. మరి కొందరు నిరాకరిస్తున్నారు. ఉభయులున్నూ పొరపాటుపడుచున్నారని నా అభిప్రాయము. ఇదమిత్థము అని నిర్ణయము, చేయడానికి వారిదగ్గ తగినంత గ్రంథములేదు. ఆపథకము యోగ్యమైనా, అయోగ్యమైనా కాంగ్రెసు కార్యవర్గమువారిని నిశ్చేయముచేయనీయవలెను. వారు నిశ్చేయముచేసేలోపల తిక్కిన వారందరూ ఆపథకమునుగురించి ఆలోచించేవారందరూ దాన్నిగురించి శ్రద్ధ తీసుకునే వారందరూ కాంగ్రెసు కార్యవర్గము వారు తిన్నని దారిన పడేట్లు చేయవలసిందని దైవప్రార్థనము చేయుటము ఉచితము. ఇదే నాదలహా.

ఆ బాల్యము కష్టములను ఎదుర్కొనడమే నాపని అయింది. అందుకు నేనొక ఆయుధము చేపట్టినాను. అది దైవప్రార్థనము. అది మహాపటిష్ఠము అయినది. దానితో అన్నిచిక్కులూ విడిపోయినవి. అయితే దైవప్రార్థనము సరిగా కాకపోయి చిత్తశుద్ధి, శుద్ధాంతఃకరణతో చేసే ప్రార్థన వ్యర్థమగును.

దేశాధ్యక్షుడు గజేంద్రుడు బాహోపశాంతిని సరించి పిలిచినాడు. అది చాలా బాగున్నది. బాహోపశమనము కోసము గజేంద్రుడు విష్ణుమూర్తి చేరితే అక్కడ అతనిని మొసలి పట్టుకున్నది. శక్తిఉన్నంతవరకూ పోరాడినాడు. కుంగిపోయి ఉండగా దైవప్రార్థన చేసినాడు. రక్షపొందినాడు.

పురాణప్రసిద్ధమయిన గజేంద్రుడికన్నా దౌర్భాగ్యస్థితిలో మనము ఇప్పుడుఉన్నాము. కేవల మతవర్గ విచక్షణ లేకుండా మన ఇప్పుడు అందరికీ అన్వర్థము అవుతూ ఉంది.

డాక్టర్ పట్టాభి రాక

బొంబాయి, జూన్ 21: కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఇవ్వాళ ఉదయం మద్రాస్ మెయిల్‌లో ఇక్కడకు చేరారు.

కరాచీ జెయిలునుంచి విడుదలకాగానే కృపలానీకి బంధుమిత్రులు జెయిలుద్వారంవద్ద స్వాగతమిచ్చినారు

నాయకులకు సన్నాహం

నగరవీధులలో నెహ్రూ ఊరేగింపు

బొంబాయి, జూన్ 20: పండిత జవహర్‌లాలు నెహ్రూగారికి ఘనమగు స్వాగతమొసంగుటకై గొప్ప జనసమూహము, దాదాపు 60 వేలమంది ప్రజలు, స్టేషనులో సమావేశమైరి. పండిత నెహ్రూ రైలు దిగగానే ప్రజలు ఆయన పైపు విశేషంగా త్రోసికొనిరి. ఆయనపై పుష్పహారములు విసిరి వేయబడెను, చక్కగా నలంకరింపబడిన నగరమార్గముల గుండ పండితుని ఊరేగించిరి. వారి దర్శనార్థమై త్రోవలో చాలమంది ప్రజలు సమావేశమైరి. ఒకానొక ప్రదేశమున ఆయన కారుదిగి, జనసమూహములకు దగ్గరగా నుండుటకుగాను కొంతదూరము నడిచెను. వారిని జిన్నాహాలుకు తీసికొనిపోయిరి. అనేక ప్రజాహిత సంస్థలు పండితుని పుష్పమాలాలంకృతిని గావించిరి. ప్రయాణము ఆయాసకరముగా లేదని పండితుడు పత్రికా ప్రతినిధులతో చెప్పినప్పటికి, ఆయన డస్సిపోయిన వానివలె కనబడుచున్నాడు.

శ్రీ ఫిరోజ్ గాంధీగారును, శ్రీమతి ఇందిరా గాంధీగారును పండిత నెహ్రూగారితో వచ్చిరి.

బొంబాయి, జూన్ 20: గాంధిమహాత్ముడు సపరివారముగా 'డక్కన్ క్వీను'లో నేటి ఉదయము బొంబాయి విచ్చేసెను. మహాత్ముడు దాదర్‌లో దిగి సరాసరి బిర్లా హౌసుకు మోటారులో వెళ్లెను. ఈరైలు మామూలుగా ఒకటి, రెండవ

2 వ పేజీ చూడుడు

రాష్ట్రపతి అధ్యక్షతన బొంబైలో ప్రారంభం

ప్రత్యేక ఆహ్వానంపై గాంధిజీ హాజరు: ప్రారంభంలోనే వేవెల్ పథకంపై చర్చ

కాంగ్రెస్‌సంస్థపై ఆంక్ష, రాజకీయఖైదీల విడుదల, దేశ ఆర్థిక దుస్థితి మొదలైన విషయాలపై సమాలోచన

బొంబయి, జూన్ 21: కాంగ్రెస్‌కార్యవర్గ సమావేశం ఇవ్వాళ 2 గంటలకు ఆరంభమైంది. ఇటువంటి సమావేశం జరిగి ఇప్పటికి మూడుసంవత్సరాలైంది.

ఈ సమావేశంలో చాలా విషయాలను చర్చించనున్నారు. అన్నిటిలోకీ ప్రధానమైనది భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి వైస్రాయి వైకౌంట్ వేవెల్ సూచించిన పథకం.

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సమావేశానికి అధ్యక్షత వహించాడు. మహాత్మాగాంధి ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరైనాడు. ఈ దినన కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరైనారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్, బాబు రాజేంద్రప్రసాద్, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి సరోజినీనాయుడు, ఆచార్య కృపలానీ, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, శంకరరావు దేవ్, ఆసఫ్ ఆలీ, హరికృష్ణ మెహతాబ్, డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్, పండిత గోవిందవల్లభపంత్ గార్లు. శ్రీ జైరాందాస్ దౌలత్ రాంగారు ఆహ్వానంపై సమావేశానికి హాజరైనాడు.

చక్రవర్తుల రాజగోపాలాచారి, భూలాభాయ్ దేశాయ్, డాక్టర్ సయ్యద్ మహమ్మద్ గార్లను కూడా సమావేశానికి ఆహ్వానించారు. కాని వారు ఈ వార్తను పంపే సమయంవరకూ సమావేశానికి రాలేదు.

కాంగ్రెసు అధికారంలో ఉండగా ప్రధాన మంత్రులుగా పనిచేసినవారిలో బొంబయిలో ఉన్నవారుకూడా సమావేశానికి ఆహ్వానితులై తమ అభిప్రాయాలను వెల్లడించగల అవకాశం పొందుతారు.

మహాత్మాగాంధి, మౌలానా ఆజాద్, సిమ్లా సమావేశానికి ఆహ్వానితులైన ఇతర కాంగ్రెసుపెద్దలూ ఇక్కడ నిలవ ఉండే వ్యవధిఅట్టే లేనందున సమావేశం ప్రారంభంలోనే వేవెల్ పథకంపై చర్చ ఎత్తుకొన్నారు.

సమావేశంలో యీదినవ ప్రధాన అంశాలు కూడా చర్చకు రానున్నాయి.

అఖిలభారత కాంగ్రెసు కమిటీని దేశమంతటా క్రమమైనసంస్థగా పరిగణించడం ఇతర కాంగ్రెస్ సంస్థలపైనా, మిత్రసంస్థలపైనా నిషేధంతొలగించడం, రాజకీయ ఖైదీల విడుదల, అజ్ఞాతవాసం గడుపుతున్నవారి గతి దేశ ఆర్థిక దుస్థితి నిరాహారంగా అర్ధ దిగంబర జీవితాలు గడుపుతున్న ప్రజల సహాయం నిమిత్తం అవశ్యం చేయవలసిన పనులు.

'జాతీయ శక్తుల్ని కూడగట్టుకోండి'

కాంగ్రెస్ కార్యవర్గానికి విజయలక్ష్మి సందేశం

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 21: భారత జాతీయ కాంగ్రెసు భారతజాతీయవర్గాలన్నిటినీకూడగట్టుకొని రాగలదని తన అభిప్రాయమైనట్లు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

కాంగ్రెసు కార్యవర్గానికి రాయిటర్స్ ద్వారా ఒక ప్రత్యేక సందేశం పంపుతూ ఆమె ఇట్లా అన్నది: 'ప్రపంచ భవితవ్యమే నిర్ధారణ అవుతున్న ఈసంధిగ్ధ తరుణంలో సంయుక్త, స్వతంత్ర భారతదేశం ప్రపంచదేశాలతో బుజాలుకలిపి నిలుచోకపోవడం ఒక పెద్దలోపంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ జాతీయ వర్గాలన్నిటినీ కూడ గట్టు కుంటా గలదని నేను నమ్ముతున్నాను.

'మిత్రరాజ్య సమావేశాని కిక్కడికి వచ్చిన సమీప, మధ్య, దూరప్రాచ్యదేశాల ప్రాతినిధులు, రష్యా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ మొదలైన దేశాల ప్రతినిధులూ జాతీయ భారతదేశ అధికారపూర్వక సహకారానికి సౌముఖ్యం చూపారు.

గాంధిజీ సిమ్లా ప్రయాణం

22 కు వాయిదాపడింది

కాంగ్రెసు కార్యవర్గం చర్చలు పూర్తి కానందున గాంధిజీ సిమ్లా ప్రయాణం 22 వ తేదికి వాయిదా పడింది.

బొంబయిలో సమాలోచనలు జరుపుతూవున్న కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు.

వీరి నిర్ణయంమీదనే భారతరాజ్యాంగ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది

అసఫ్ అలీ



పి. సి. ఘోష్

సరోజినీనాయుడు

గోవిందవల్లభపంత్

హరికృష్ణమెహతాబ్

రాజేంద్రప్రసాద్

ఆచార్యకృపలానీ

మౌలానా ఆజాద్

డాక్టర్ పట్టాభి.

సర్దార్ పటేల్

పండిట్ నెహ్రూ

శంకర్రావ్ దేవ్

మీకు ప్రతిదినము కావలసినది
"సుస్సీస్" చారు పొడి
సాంబార్ పొడి
అన్నంలోని పొడి
మీ దగ్గరి షాపులలో అడుగండి.
సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
గాంధీనగరం, — — బెజవాడ.

గుంటుల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
1945 సం॥ జూన్ 22 శుక్రవారం
శు॥ ద్వా సా 5-4 విశా రా 8-56 వర్జ్యం రా 1-17 మొ 3-1 కు.
శు॥ త్రయోదశి జూన్ 23 శనివారం
శ॥ త్ర మో॥ సా 6-33 అనూ రా 11-2 వ తె 5-2 మొ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
శుక్రవారము

బర్మా భారతీయులు

విముక్త బర్మా పునర్నిర్మాణమునకు భారతీయ కార్మిక సహాయం అత్యవసరమని కొద్ది వారాల క్రితము ఆగ్నేయ ఆసియా సైనిక కార్యాలయానికి చెందిన ఉద్యోగి ఒక ప్రకటన చేసియున్నాడు. జపాను దండయాత్ర ఫలితముగ తమ చరస్థిరాస్తుల వదులుకొని స్వదేశమునకు వచ్చివేసిన భారతీయులు కొందరు తిరిగి బర్మా వెళ్లుటకు ఆయత్తమగుచున్నట్లు తేలియుచున్నది. ఈ మాసారంభమున భారత ప్రభుత్వ వాణిజ్యశాఖ కార్యదర్శికి "ఇండియా, బర్మా, సిలోన్" బియ్యపు వర్తకుల సంఘంవారు సమర్పించిన నివేదికను బట్టి వీరందరునూ బర్మాకు పోయి తమతమ వృత్తుల ప్రారంభింప సంకల్పించినట్లు స్పష్టమగుచున్నది.

బర్మాలో భారతీయులు చాలామంది భూములను సంపాదించినారు. ఆ భూముల నేధ్యము నిర్విఘ్నముగా సాగుటకు భారతదేశం నుంచే కూలీలను తీసుకొని వెళ్లవలసివచ్చినది. బర్మీయులు వీరి కెన్నడూ సహాయపడలేదు. కూలినాలి చేసుకొని జీవించుటకు బర్మా వెళ్లిన వారిలో తెలుగువారు అధిక సంఖ్యాకులు. స్వరాష్ట్రము పారిశ్రామికముగా వెనుకబడిఉన్నందునా, వ్యవసాయము గిట్టుబాటుకాని వృత్తి అయినందున లో తరగతి ప్రజలు కడుపు కక్కుర్తికిగాను బర్మా పోవలసి వచ్చినది. ధనాశ, ఆస్తుల సంపాదించాలనే కాంక్ష వీరిని ఈ యాత్రలకు ప్రోత్సహించలేదు. రిక్షాబండ్లు లాగేవారూ, పీఠముల శుభ్రపరచే పురపాలక సంఘాల జీతగాళ్లూ తెలుగువారు. ఈవృత్తులలో వీరు సంపాదించి, నిలువ చేసుకొన్నది ఏమీ లేదు. బర్మా ప్రజల నిత్యసంఘర్షణవల్ల వారికి బర్మా అంతవాసయోగ్యంగా లేకపోయినది. ఇంటికి తిరిగివస్తే ఆ మాత్రమూ ఉండదు. తనూ, తన హెళ్లూ సంవత్సరంఅంతా వస్తుండవలసిందే.

జపాన్ బర్మాదండయాత్రను ప్రారంభించిన తరువాత అక్కడి భారతీయులు తమ సర్వస్వాన్నీ వదులుకొని ప్రాణావశిష్టులై బయట పడవలసి వచ్చింది. దండయాత్రి వస్తున్న జపాన్‌వారి పోకడలు, అరాచక పరిస్థితులను ఉపయోగించుకొని [illegible] నారంభించిన [illegible] వైపు ఎదుర్కోవలసి వచ్చినది. ఈ విపత్కాలానుభవములను పొందిన సామాన్య భారతీయులు ఎవ్వరూ తిరిగి బర్మాకు పోవాలని తాపత్రయపడరు.

ఇండియాప్రభుత్వ ప్రోత్సాహం వీరికి, బర్మాలోని భారతీయ భూస్వాములు ప్రోత్సాహంయీరా నెట్లనలపిలచ్చినా, భవిష్యత్తును గురించి హామీలు ఉంటేగాని గతపరిపాలకులు బర్మా శ్వేతపత్రంలో ఈ ప్రస్తావన లేదు.

ప్రభుత్వ శ్వేతపత్ర ప్రచురణానంతరం సిమ్లాలోని బర్మాప్రభుత్వోద్యోగి ఒకరు భారతీయులు భూములను యాథావిధముగా బర్మా ప్రభుత్వం కొనిచేస్తుందని స్పష్టం చేసినారు. ఈ శ్వేతపత్రంలో బర్మా, భారతీయుల ప్రస్తావన లేదు. ఈ సమస్యాన్ని భారత-బర్మా ప్రభుత్వముల సమాధానానికి వదలివేసినారు. వీరి సమాధానం ఏవిధంగా ఉన్నా గతానుభవాన్ని బట్టి బర్మీయులకూ, అక్కడి భారతీయులకూ సామరస్యాన్ని ఏర్పడనివ్వని శక్తులు అనేకం ఉన్నవని భారతీయులు గ్రహించగలిగినారు. అవసరానికి బర్మా ప్రభుత్వం కొన్ని షరతులను అంగీకరించవచ్చును. స్వతంత్ర బర్మా ప్రభుత్వం ఏర్పడి, స్వతంత్ర భారత ప్రభుత్వంతో సమాధానం కుదుర్చుకొనిన విమ్మటగాని బర్మాకు కూలీ చేయుటకు భారతీయులను పంపటం జరుగరాదు. మొత్తం జనాభాలో పదోవంతుగా ఉన్న భారతీయులకు బర్మా రాజ్యాంగ చట్టంలో ఎలాంటి ప్రత్యేక రక్షణలనూ ఏర్పాటు చేసిఉండలేదు.

ఆంధ్రకార్మికులైనా ఇప్పుడు తిరిగి బర్మాకు ప్రయాణంకట్టడం లాభదాయకం గాదు. రాష్ట్రములో యుద్ధానంతరం అనేక పరిశ్రమలు ప్రారంభం కానున్నవి. ఎక్కువభూమి సాగులోకి రానున్నది. ఈ స్థితిలో సందిగ్ధమైన ప్రయోజనాలపై ఆశలు పెట్టుకొని అన్యప్రాంతాలకు పోవుట అనవసరము. రాష్ట్రప్రభుత్వమే బర్మా కాందిశీకులకు ప్రస్తుతం కొంతధన సహాయంచేస్తూ ఉంది. జపాను యుద్ధంకూడా ముగిసిపోయిన తరువాత మద్రాసు ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యక్రమమును అనుసరించవలసి వుంటుంది. అప్పుడు వీరి విషయమై కూడా అధికారులు విచారించి, జీవనోపాధి కలిగించక తప్పదు.

వేగిరపడి ఆంధ్ర కార్మికులు బర్మాకు బయలుదేరితే ముమ్ముందు అనేక చిక్కులు ఏర్పడగలవు.

కీ॥ శే॥ జనాబ్ మీరాన్ సాహెబుగారు

విశాఖపట్నం, జూన్ 18: జనాబ్ షేక్ మీరాన్ సాహెబ్ సుతవల్లి గారు నిన్న ఉదయం 5-30 కు మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరములు. వీరికి పెద్ద కుటుంబము.

1921 లో రాష్ట్రీయ కిలాఫత్ సంఘ కార్యకర్తసభ్యులు, 1924, 25 సంవత్సరాలలో విశాఖపట్నం కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు. 102 సంవత్సరాల క్రితం శ్రీ॥ శ్రీ॥ అంబుసరంగపతిగారు కట్టించిన మసీదుకు మొతవల్లి (ట్రస్టీ) గా ఉన్నారు.

సుమారు నెయ్యిమందు మహమ్మదీయులు, హిందువులు వీరి సమాధికి విచ్చేశారు.

పత్తికొండ చేనేత కష్టాలు

కర్నూలు, జూన్ 18: జిల్లాకలెక్టరు పత్తికొండలో పర్యటించినపుడు ఆ పురిచేనేత పరిశ్రమకు సుమారు 800 మంది కెలసుంటి గూలు పరిశ్రమగా కావటం చేసి, సమస్యలు మూలధనానికి విచ్ఛిత్తి చేశారు. కలెక్టరు వలన ఈ యిక్కట్లు తొలగించటానికి ప్రయత్నిస్తున్నారు. పారిశ్రామికులు వచ్చారు పెద్దపెట్టు సంబంధులనుండి గల కష్టాలను వివరించారా తెలుపుకున్నారు.

అగ్నిదాహం

గుంటూరులో ప్రతి 16 వ బజారువారిగా [illegible] ప్రారంభ కాలిపోయినవి.

[illegible] 16 వ 14 కొట్టాలు నిప్పుతగిలి [illegible] 6 [illegible]

[illegible] 300 [illegible] వస్త్రములు. [illegible]

నిజాం రాజ్యోద్ధరణం

డాక్టరు పట్టాభి పూనిక

సంస్థాన కాంగ్రెసువారి సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, జూన్ 20: డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య ఈ రోజున హైదరాబాద్-సికిందరాబాద్‌ల మీదుగా బొంబాయి వెళ్లినారు. సికిందరాబాద్ స్టేషన్‌లో పట్టాభిగారికి ఘనమయిన స్వాగతము చెప్పినారు. స్టేట్ కాంగ్రెసు సభ్యులున్నూ యింకా ఇతరులున్నూ డాక్టరును సందర్శించి మాట్లాడినారు.

"నిజాముడాజ్యము అన్ని సంస్థానాలకన్నా వెనకపడిఉంది, దీనిని ఉద్ధరించడానికి ఉద్యమము లేవదీసి కొంతమంది బందీలు కావలెను. మీరు నాతో చేరుతామనేట్లయితే నేను తిరిగి హైదరాబాద్ వచ్చి పనిచేసి జయిలుకు పోవడానికి కూడా సిద్ధము అవుతాను." అని డాక్టరు పట్టాభి కౌశినాథవైద్యతో సికందరాబాద్ స్టేషన్‌లో మాట్లాడుతూ చెప్పినాడు. డాక్టరు పట్టాభిసంటా చావలినాగేశ్వరరావున్నూ బొంబాయి వెళుతున్నాడు.

ఇప్పుడు సిమ్లాలో జరగబోయే సమావేశములో స్వదేశీయసంస్థానాలకు ఎందుకు వదలివేసినారని డాక్టరు పట్టాభిని ప్రశ్నించగా వారి విషయము బ్రిటిషు ప్రభుత్వమువారు స్వయముగా చూచుకొంటారని అనుకొంటున్నాను. ఏమయినప్పటికిన్నీ సంస్థానములలో రావలసిన మార్పులకు సంస్థాన ప్రజలే పూనుకోవలెను అని డాక్టరు పట్టాభి అన్నాడు.

"ఇదంతా—ఈ వేవెల్ పథకము అంతా బ్రిటిషు ఎన్నికలకోసము చేసిన మాయోపాయమేమో"నని ప్రశ్నించగా "అట్లా అనుకోడానికి వీలులేదు. అన్ని వర్గాల నాయకులున్నూ కలసి ఎన్నికలకు పూర్వమే ఈ పథకము రయారుచేసినట్లు తెలుస్తూ ఉంది" అని సమాధానము చెప్పినారు.

డాక్టరుకు చెప్పిన స్వాగతము చాలా ఘనము అయింది. ఎన్నో పూలదండలు ఆయనకు వేసినారు. ఆయన యథాప్రకారముగా ఖద్దరుసాగా ఉన్నారు. మూడు సంవత్సరాల కారాగార నివాసమువల్ల ఆయన లావుగము ఎక్కువయినట్లుగా కనిపించింది.

స్వాతంత్ర్య లక్ష్యాన్ని సమీపించడము

ఆజాద్ అభిప్రాయం

నాగపూర్, జూన్ 20: కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా ఆబుల్‌కలాం ఆజాద్ డాక్టరు ప్రఫుల్లచంద్రఘోష్ కలకత్తా బొంబాయి మెయిలులో బొంబాయి వెళుతూఉన్నారు. రైలుబండి నాగపూరుస్టేషన్ చేరగానే వారు దిగుతున్నారు. అంతివాన కురుస్తూఉన్నా జనులు తండోపతండములుగా స్టేషన్‌కు వచ్చినారు. మహాజనము కోరికను అనుసరించి ఆజాద్ ఈవిధముగా ప్రసంగించినాడు. "మనలక్ష్యము పూర్ణ స్వాతంత్ర్యము. ఆ లక్ష్యాన్ని సమీపిస్తున్నాము. అందుకు మనకు ఇంకా చెడు అడ్డంకులు ఉన్నవి. మనము అందరమూ ఏకముఅయి బలవంతులమయితే ఆటంకాలన్నీ తొలగవచ్చును."

ఫ్రిస్కో సమావేశ సమాప్తి

పచ్చి మంగళవారంనాడు

[illegible] ప్రకటన

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 20. మిత్రరాజ్యాల యుద్ధ వీరుల మధ్య సంధానాలు ప్రారంభమవుతాయని ఆశించిన ఫ్రిస్కో సమావేశము పచ్చి మంగళవారంనాడు ముగిసినట్టు ప్రకటించారు.

నాయకులకు సన్మానం

1 వ పేజీ తరువాయి

తరగతి ప్రజలకు మాత్రమే గొంతెత్తుచుండును. గనుక ఒక మూడవ తరగతి బండి ప్రత్యేకముగా రైలుకు తగిలించబడెను.

గాంధిమహాత్ముడు, సర్దార్ పటేల్, ఆచార్య కృపాలనీ, డా॥ సయ్యద్ మహమ్మద్ మున్నగు నాయకులతో 'డక్కన్ క్వీన్' కు అందుకొనుటకు సకాలమున లూనా స్టేషను చేరిరి.

లూనా స్టేషనులో ప్రత్యేకంగా ఒక బ్యారకు తెరిచి, సపరివారంగా వచ్చుచున్న మహాత్ముని కారు ను ఆ ద్వారము నుండి 'అప్' ప్లాట్‌ఫారముమీదికి తీసికొని వెళ్లిరి. 'మహాత్మా గాంధీకి జై' సర్దార్ పటేల్‌కు జై అను కేకలు మిన్నుముట్టుచుండ అచ్చటినుండి నాయకులు రైలులోనికి వెళ్లి ఈ క్రింది రిరి. త్రోవలో రైలు ఆగిన అన్ని స్టేషనులలోను మహాత్ముని దర్శనమునకై ప్రజలు అసంఖ్యాకులుగా సమావేశమై దీపాలు మారుమ్రోగునట్లు జయజయ ధ్వానములు గావించిరి.

సాధారణముగా ఈ రైలు ఆగని దాదర్ స్టేషనులో రైలు ఆగెను. మహాత్ముడు వచ్చుట దిగెను. సర్దార్ పటేలు మున్నగు నాయకులు బిట్రోరియాటర్మినస్ వరకు ప్రయాణము సాగించిరి.

600 సంఘములు పుష్పమాలలు వేసిరి

వర్షము ధారాపాతముగా కురియుచుండెను. ఐనప్పటికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులగు సర్దార్ పటేల్, ఆచార్య కృపాలనీ, శంకరరావు దేవుగారలను ఆహ్వానించుటకుగాను బొంబాయి పౌరులు వేనకువేలుగా బిట్రోరియాటర్మినస్ స్టేషనులో సమావేశమైరి.

రెండువేలమంది వాలంటీర్లు సర్ద ఆశక్యమైన ఈ మహాజనము చెవులు బద్దలగునట్లు 'కాంగ్రెస్ జిందాబాద్' అని కేకలిడుచుండ నాయకుల భారముచే అలసి గమనమున వచ్చుచున్న 'డక్కన్ క్వీను' ప్రత్యేక ప్లాట్‌ఫారము పై ఆగెను. 'క్విట్ ఇండియా' తీర్మాన పర్యవసానముగా అరెస్టయిన మీదట 1942 సం॥ ఆగస్టు 9 లేదీ వేకువజామున నాయకులు యే ప్లాట్‌ఫారము నుండి 'భారత దేశమునందలి ఒకానొక ప్రదేశమునకు' గొంపోబడిరో ఆ ప్లాట్‌ఫారము మీదనే నేడు రైలు ఆగుట చిత్రము.

600 సంఘములవారు నాయకులను పుష్పమాలా లంకృతులనుగా చేసిరి. మహాజనము దర్శనము చేసికొనవీలగుటకు నాయకులను ఒక బల్లమీద కెక్కించుచుండగా జయజయ ధ్వానములు మిన్నుముట్టెను. అచ్చటినుండి నాయకులను స్వలంకృతమగు కారులో ఊరేగింపుతో బొంబాయి రాష్ట్రీయకాంగ్రెసు కమిటీ ప్రస్తుత కార్యస్థానమగు జిన్నాహౌలుకు తీసికొనివెళ్లిరి. మార్గమంతయు ఆర్చీలతోను, పతాకాలతోను చక్కగా అలంకరింపబడియుండెను.

మూడు సంవత్సరములు కారాగార శిక్ష అనుభవించిన మీదట యిప్పుడు నగరమునకు తిరిగి వచ్చుచున్న మహానాయకుల గౌరవార్థము నగరమునందలి కొన్ని మార్కెట్లు సంస్థలు మూసివేయబడినవి.

డా॥ సయ్యద్ మహమ్మద్, శ్రీ జయరామ్ దాసు దౌలత్‌రామ్‌గారలుగూడ విచ్చేసిరి.

ఆజాదుగారికి బొంబాయిలో స్వాగతం

బొంబాయి, జూన్ 21: నేడు ఉదయము 11-30 గంటలకు కలకత్తా మెయిలులో కాంగ్రెసు ప్రెసిడెంటు మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారు బొంబాయి చేరిరి. జనసమ్మర్దం తప్పించుకొనేనిమిత్తం బిట్రోరియా టర్మినస్‌నుండియు రద్దీగల స్టేషనులో దిగకుండా బైకుల్లా స్టేషనులో దిగారు. స్టేషనువద్ద కాంగ్రెసుకార్యదర్శియగు కృపలానీగారు భూలాభాయి దేశాయిగారు, సరోజినీ నాయుడుగారు, జైరాందాసు దౌలతరాంగారు, సి. రాజగోపాలాచారిగారు వగైరా నాయకులు ఆజాదుగారికి స్వాగత మొసంగిరి. బొంబాయి కాంగ్రెసుకు అధ్యక్షులగు డా॥ ఆల్బుకర్కి సూజాగారు ఆజాదుగారికి పూలమాలవేశారు.

బొంబాయిలోని జిన్నా మందిరములో బంధువుగా విడుదలగారికి స్వాగత సన్మానము బహిరంగసభలో చేయబడెను. ఆజాదుగారికి ఆకోస్వాగతం బాగా దేనంచున ఊరేగింపు రద్దుచేయబడినది. జిన్నా హాలులో జరిగిన సన్మానసభయందు అనేకసంఘముల తరఫున ప్రతినిధులు హాజరై ఆజాదుగారికి పూలహారాలు వేశారు.

జిన్నాహాలులోనికి ఆజాదుగారికి సన్మాన మొనరించుటకు సమావేశమైనప్పటికి వర్షమైన ఆజాదుగారి రిక్షాపురోగామి కాలేదు. కనుక సభాధ్యక్షులగు శ్రీ జయరామ్ దాసు దౌలత్‌రామ్‌గారు సభికులను కూలిందుకొన్నారు. కొంచెపు సేపటికు అల్లా. సభావేదికపై నిల్చున్నారు. సభలోని జనసంతా ఆవుత్సాహం మాని ఆనందపరవశులై కరతాళధ్వనులు చేశారు. భూలాభాయి దేశాయి గారు, సరోజినీ నాయుడుగారు, సి. రాజగోపాలాచారిగారు వగైరా నాయకులు ఆజాదుగారికి స్వాగత మొసంగిరి. బొంబాయి కాంగ్రెసుకు అధ్యక్షులగు డా॥ ఆల్బుకర్కి సూజాగారు ఆజాదుగారికి పూలమాలవేశారు.

బొంబాయిలో నాయకుల యిష్టాగోష్ఠి సభ

బొంబాయి, జూన్ 20: బొంబాయి విచ్చేసిన కొలది గంటలకే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు దేశమునందలి రాజకీయ స్థితిగతులను సింహావలోకనము గావించుటకును చేపల్ సూచనలను విచారించుటకును బీర్లా భవనములో యిష్టాగోష్ఠి సభ జరిపిరి. క్రొత్త సభ్యులు వచ్చుచుండగా అంతకు ముందు వచ్చినవారు వెళ్లిపోవుచుండుట బట్టి సభ రేపలను యిష్టాగోష్ఠి సభ యని తెలియవచ్చెను. ఈ సభ క్రమమైనసభగాక సభ్యులు ఒకరి అభిప్రాయముల నొకరికి తెలుపుకొనునట్టిదిగా వుండెను.

ప్రసిద్ధమగుచు బీర్లా భవనమునకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య కృపాలనీ గారు విచ్చేసిరి. కొన్ని నిమిషములైన తరువాత డా॥ రాజేంద్రప్రసాదుగారు వచ్చిరి. వెంటనే రాజేంద్రుని గాంధిమహాత్ముని గదిలోనికి తీసికొని వెళ్లిరి. రాజేంద్రప్రసాదుగారును, ఆచార్య కృపాలనీగారును మహాత్మునితో కొన్ని నిమిషములు మాట్లాడి బీర్లా భవనము నుండి వెళ్ళిపోయిరి.

పంచగనీనుండి బొంబాయికి మహాత్ముని నుగమించిన సర్దార్ పటేలుగారు తరువాత విచ్చేసిరి. కొన్ని నిమిషము లైనతరువాత డా॥ సయ్యద్ మహమ్మద్‌గారును, జయరామ్‌దాస్ దౌలత్‌రామ్‌గారును వచ్చి చర్చలలో పాల్గొనిరి.

ఈ యిష్టాగోష్ఠి సంభాషణలు సాగుచుండగా శ్రీ రాజగోపాలాచారిగారును, దేశాయి-లిక్కాయతాలీప్రణాళిక రచయితయగు భూలాభాయ్ దేశాయి గారును వచ్చిరి. వెంటనే వారిని మహాత్ముని గదిలోనికి తీసికొనివెళ్లిరి. పండిత జవహర్లాల్ గారి ఆగమనమునకై సభ్యులు ఎదురు చేచి యున్నారు. వారు వచ్చినగాని క్రమమైన చర్చ జరుగదు.

దేశాయి-మహాత్ముల దీర్ఘసంభాషణ

శ్రీ రాజగోపాలాచారిగారును భూలాభాయి దేశాయిగారును మహాత్మునితో 100 నిమిషములు చర్చించిరి. ఈ చర్చల సమయమున సర్దార్ పటేలు, డా॥ రాజేంద్రప్రసాద్, జయరామ్‌దాస్ దౌలత్‌రామ్, ఆచార్య కృపాలనీగారలు వుండిరి.

దేశాయి-లిక్కాయతాలీ ఒడంబడిక జరుగుటకు పూర్వము నడిచిన రాయబారము లనుగూర్చియు, రాజప్రతినిధి ఇంగ్లండుకు బయలుదేరి వెళ్లుటకు పూర్వము దేశాయి గారు ఆయనతో (రాజప్రతినిధి) గావించిన చర్చలనుగూర్చియు దేశాయి రాజగోపాలాచారిగారలు మహాత్మునికి వివరించి చెప్పిరని విశ్వసింపబడుచున్నది.

దేశాయి, రాజగోపాలాచారిగారలు బీర్లా భవనమునుండి వెళ్లిపోగానే పండిత జవహర్లాల్ నెహ్రూగారు వచ్చిరి. 5 గంటలకై నెహ్రూగారు వస్తురని అనుకొనియుండిరి. కాని బొంబాయిబాగానే వారికి ఊరేగింపు ఉత్సవము చేయుటచే, బీర్లా భవనమునకువారు 2 గంటలు ఆలస్యముగా వచ్చిరి. ఈసమయమున పండితనెహ్రూగారు సర్దార్ పటేల్, బాబురాజేంద్రప్రసాద్, ఆచార్య కృపాలనీగారలతో సంభాషించుచున్నారు. ప్రార్థన లలో పాల్గొనుచున్న గాంధిమహాత్ముడు ఈ నాయకుల సంభాషణలలో తరువాత పాల్గొనును.

కరుణామయ దృశ్యము

పండిత నెహ్రూ, సర్దార్ పటేలు, డా॥ రాజేంద్రప్రసాద్ గారలు రాత్రి 9-30 గంటల వరకు సమాలోచనలు జరుపుచుండిరి.

7-30 కు మహాత్ముడు ప్రార్థనల నుండి తిరిగివచ్చి చర్చలలో పాల్గొనెను. గాంధి-నెహ్రూల సమావేశ దృశ్యము కరుణామయముగా వుండెను. 1942 సం॥ ఆగస్టు తరువాత ఉభయులు కలసికొనుట కిదియే మొదటిసారి. ఈ సభ జరుగుచుండగా భూలాభాయ్ దేశాయిగారు వచ్చి నాయకులకు 25 నిమిషములు గడపిరి. దేశాయితరువాత వెళిపోయెను. తరువాత గాంధిమహాత్ముడు పండితనెహ్రూగారును ఆంతరంగికముగా అరగంటసేపు మాట్లాడిరి.

అ. ప్రె.

అమృతలూరు కొట్లాటకేసు

తెనాలి, జూన్ 18: అమృతలూరు గ్రామంలో జరిగిన కొట్లాటకు సంబంధించి పోలీసువారు ఎడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేసిన కేసులో ముద్దాయిలు హాజరైనారు. కేసు 22 తేదీకి వాయిదా పడింది.

పోలిష్ నాయకులకు శిక్షలు

లండన్, జూన్ 21: సోవియట్ సైన్యాలకు ప్రతికూలంగా ప్రవర్తించారన్న పోలిష్ నాయకులకు ఈ ఉదయం శిక్షలు విధించవైనదని మాస్కో రేడియోలో చెప్పారు.

జనరల్ లియాంగ్ ఒకరికి 10 సం॥ స్వేచ్ఛారహిత జీవితం విధించారు.

మిగతావాళ్లలో 8 సం॥ ఒకరికి, 5 సం॥ ఇద్దరికి, 5 సం॥ ఒకరికి, 4 సం॥ ఒకరికి, 6 నెలలు ఒకరికి, 6 నెలలు ఒకరికి, 4 నెలలు 4 గురికి, అరెస్టు విధించారు. మిగతావారిని వదిలేశారు.

శిక్షాకాలం అరెస్టు అయినతేదీనుండి లెక్కకు వస్తుంది.

సోవియట్ వైఖరిపై పోలిష్ వారి విమర్శ

మాస్కోలో జరుగుచున్న పోలెండు నాయకుల విచారణ విషయమై పోలిష్ టెలిగ్రాఫ్ ఏజెన్సీ ఈ విధంగా ప్రకటించింది. పోలెండు దేశరక్షణకై సైన్యం సమకూర్చే చేసిన పోరాటాల సైన్యమేనని బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు గుర్తించాయి. అంచేత మాస్కోలో విచారింపబడుచున్న వారికి తమదేశ స్వాతంత్ర్య సంరక్షణార్థం తమ ప్రభుత్వసూచనల ననుసరించి జర్మనీకి ప్రతికూలంగా నిరోధోద్యమం నడిపే హక్కుఉంది. పోలిష్ రహస్యోద్యమ కారులూ, దేశరక్షక సైన్యమూ, ఉద్యోగులూ ఉత్తరులు ప్రకారం పోలెండులో మొదట ప్రవేశించిన సోవియట్లతో సహకారం చేశాయి. దురదృష్టవశాత్తూ సోవియట్ సైనికాధికారులు, అవసరం అయినంతవరకూ వీరందరి సహాయమూ పొంది అనంతరం వీరిని నిర్దాక్షిణ్యంగా చంపివేసి, వీరి నాయకులను అరెస్టుచేసి, కొందరిని అక్కడే చంపివేశారు. మరికొందరిని రష్యాలో ఎక్కడికో ప్రవాసం పంపారు.

సోవియట్ సైనికులను చంపడం, గాయపరచడం ఏ కారణాలవల్ల, ఏపరిస్థితులలో జరిగిందో నిర్ధారణ చేయడంకష్టం. పోలిష్ దేశరక్షకసైన్యం తీసుకొన్న చర్య ఫలితంగా అది జరిగిందని ఆరోపించారు. అదిమాత్రం అబద్ధం.

లుబ్లిన్ కమిటీ అనే పోలెండు పాలనకు పూనుకొన్నప్పటినుంచీ దేశంలో పూర్తి అరాజకం ఏర్పడింది.

పల్లెప్రాంతాలలో జర్మన్ సైన్యం నుంచి తప్పించుకొన్న వాళ్ళూ, అనేక దేశాలకు చెందిన సాయుధ భటులూ ఉన్నారు. సోవియట్, లుబ్లిన్ అధికారులు ప్రజలను, సైన్యంలోకి చేరమనడం, ఆస్తిపాస్తులు స్వాధీనంచేసుకోవడం మొదలుపెట్టారు. ప్రజలు వీటన్నిటినీ ఎదుర్కోవలసి వచ్చింది.

ఇటీవల యీ పనులకు సైన్యాన్ని, టాంకులనూ, విమానాలనూ, శతఘ్నులనూ ఉపయోగించారు. ఊళ్లకు ఊళ్లు తగలబెట్టారు. ఆస్తులనూ, ప్రాణాలనూ కాపాడుకోనే ప్రజలతో జరిగే పోరాటంలో ఉభయపక్షాలకూ నష్టాలూ జరిగాయి. కాని దీని కంతటికీ ప్రస్తుతం పోలెండులో అధికారంలో ఉన్న ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది.

తాత్కాలిక ప్రభుత్వ విషయమై మాస్కో సంప్రతింపులు

పోలెండులో తాత్కాలిక ప్రభుత్వం స్థాపించే విషయమై మాస్కోలో జరుగుతున్న సంప్రతింపులలో పాల్గొనడానికి పోలెండు కర్షక నాయకుడు విల్హాల్ హాజరు కోలేనందున అరవనికి బదులుగా రాజలసిందని కేర్మన్ అనే అతన్ని ఆహ్వానించారు. ఇరవు ఆహ్వానాన్ని అంగీకరించింది లేనిదీఇంకా తెలియలేదు.

సంప్రతింపులు నిన్న జరుగలేదు. ఈ విరామకాలంలో పోలిష్ నాయకులు అన్ని మూలవారూ పరిష్కారానికి తమ ప్రతిపాదనలను రాయారుచేశారని తెలుస్తోంది. వీరందరూ త్వరలోనే మళ్లీ కలుసుకొని తమ ప్రతిపాదనలను ఇరువురకటికం పంపిస్తారని తెలుస్తుంది.

పరాలానా ఆజాద్‌కు బహిరంగ స్వాగతంపుంఢడు

సరువారంనాడు బొంబాయి వచ్చిన నిష్పక్షపాతి కాంగ్రెసు మహాసభాధ్యక్షులు మౌలానా ఆజాద్ గారికి బహిరంగ స్వాగత సంగమము జరిపబడినది. [illegible] ఈ స్వాగతము రక్షయిస్తున్నట్లు స్వాగతోపన్యాసకులు ఒక ప్రకటనలో తెలుపుచున్నారు. సర్దార్ పటేల్ మున్నగు నాయకులు విచ్చేసినప్పుడు [illegible] నాయకులు [illegible] ఆయన [illegible] ప్రసంగించారు. అనేకమంది [illegible] నిన్న, ఇంకనూ నాయకులకును, ప్రజలకును [illegible] కలిసి [illegible] కాంగ్రెసు [illegible] ప్రదర్శన [illegible] నాయకులు [illegible] ఆయన [illegible] ప్రసంగించారు. అ. ప్రె.

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపల్ హైస్కూలుకు కావలసిన, సుమారు రు6600 లు విలువగల టేబిల్ బల్లలు, కుర్చీలు వగైరా సప్లయి చేయుటకు టెండర్లు 16-7-45 తేదీ సాయంకాలము 4 గంటల వరకు శ్రీ కమీషనరుగారివలన తీసికొనబడును. పూర్తివివరములకు రు 2/- పంపి తెలుసుకొనవలెను.

మునిసిపల్ ఆఫీసు, అనకాపల్లి. 15-6-45 తేది. } జె. మోహనరావు, కమీషనరు.

కావలెను

బెజవాడ మునిసిపాలిటీ దిగువ తెలిపిన ఖాళీ ఉద్యోగములకు, అర్హత కలిగినవారినుండి, ముఖ్యముగా మహమ్మదీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి,

1. సెకండరీ గ్రేడ్ వుర్దూ ట్రెయినింగు టీచర్లు, స్త్రీపురుషులు, నెలకు రు 25/- ల జీతం. స్కేలు రు 25-2/2-45 మరియు నెలకు రు 16/-లు హెచ్చు ఖరలు అలవెన్సు.

2. చేము, చెరుకు,పనలు నేర్పుటకు ఒక యింస్ట్రక్టరు. జీతము నెలకు రు 20/- లు స్కేలు రు 20-1/2-24-2/2-30 మరియు నెలకు రు 16/-లు హెచ్చు ఖరల అలవెన్సు.

దరఖాస్తులు 1-7-45 తేదిలోగా కమీషనరుగారికి అందునట్లు పంపుకొనవలెను.

సి. అమృతగణేశన్, కమీషనరు.

నోటీసు

సూళూరుపేట తాలూకాలో ఆటకానితిప్ప గ్రామం సర్వే నెం 72 రులో శ్రీ A. శోటయ్యనాయుడు జిప్సంసుకు గానులీజుకు తీసుకున్న విస్తీర్ణములో సుమారు యే 1481-92 గుల్లలు తీయు హక్కును 1-7-45 తేది మొదలు ఒక సంవత్సరము కాలమువరకు శ్రీ గూడూరు సబ్ కలెక్టరువారు సూళూరుపేట తాలూకా ఆఫీసులో 30-6-45 తేదిన బహిరంగ వేలము వేయుదురు గాన పాటపెట్టదలచుకొనువారు రూ 100/- లు డిపాజిట్టుకట్టి పాటపెట్టుకొనవచ్చును. సదరు యాలం మరతులు 1945-వ సంవత్సరం జూన్ నెల చెంగల్పట్టుజిల్లా గజెట్టులోను, నెల్లూరుజిల్లా గజెట్టులోను 1 పార్టు సెంటు జార్జి గజెట్టులోను ప్రచురించబడును. యాలంలో పాట పెట్టదలచుకొనువారు సదరు గజెట్టులను చూడవచ్చును.

సబ్ కలెక్టరు ఆఫీసు, గూడూరు. } (సం) డి.డి. సతి, సబ్ కలెక్టరు.

లివర్ వ్యాధి మందుకు సాధ్యమైనది

పసిపిల్లల లివర్‌వ్యాధి చూచి భయపడవలసిన దినములు గడిచినవి. ఈ వ్యాధి బాగా ముదరని పక్షములో, అమూల్యమైన యౌవనజీవితాన్ని కాపాడవచ్చును.

అనుమానించవలసిన లక్షణములు.

అప్పుడప్పుడు ఉష్ణము తగుట. మలబద్ధకము లేక ఏలోదనములులేకవాంతులుఅగుట. ఆకలి లేకపోవుట, కడుపు పెద్దదగుట, చురుకుగానుండక చిరచిరలాడుట.

ప్రారంభములోనే జాగ్రత్త పడవలెను. అశ్రద్ధ చేసినా, సరియైన చికిత్సలోపించినా అపాయము కలుగును.

జేమ్స్ కంపెనీ వారి లివర్ క్యూర్

పసిపిల్లలలివర్ & స్ప్లీను వ్యాధులను పరిష్కరించును. మందులవాసులలో దొరకును.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మైలాపూరు — మద్రాసు.

బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లక్నో — తిరువిసాపల్లి — సంగలూరు — విజయనగరం.

J. 51 TL

ఈశ్వర్సు "గనోక్వెల్"

అన్నిసెగలనుఅద్భుతముగతగ్గించును (అన్నిమందులవాసులలో) ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

మూడేళ్ల సెలవుగా వర్కింగ్ కమిటీసభ

గత మూడుసంవత్సరాలచరిత్ర సింహావలోకనం

బొంబాయి, జూన్ 21: నేడు అపరాహ్ణం 2 గంటలకు కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశం ప్రారంభమైనది. వేవెల్ ప్రతిపాదనలను గురించి ఈ సమావేశంలో సమగ్రంగా, బహుజాగ్రతగా కాంగ్రెసు ప్రముఖులు చర్చిస్తారని ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ లేఖరి వ్రాస్తున్నాడు.

మూడేళ్లకు సెలవుగా కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ బొంబాయి నగరంలో ఇప్పుడు జరుగుతున్నది. 1942 ఆగస్టులో ఇక్కడ గత సమావేశం జరిగింది. "బ్రిటిష్ వారు భారతదేశం నుంచి వైదొలగిపోవాలి." అనే తీర్మానం ఆనాటిసభ చేసిందే. వర్కింగ్‌కమిటీ అప్పటిలో చేసిన ఆ తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఆమోదించడమూ, వెంటనే నాయకులందరినీ అరెస్టుచేయడమూ, దేశమంతటా కాంగ్రెసు సంస్థపై ఆంక్షను అమలుపరచడమూ సంభవించింది. "బ్రిటిషువారు వైదొలగిపోవాలి." అనే తీర్మానాన్ని కాంగ్రెసుచేసినమీదట దేశంలో అనేకసంఘటనలు జరిగినవి. నాయకులు అరెస్టుకాగానే దేశమంతటా పెద్దపెట్టున ప్రదర్శనలు, అనేకచోట్ల తీవ్రమైన అల్లరులు జరిగినవి. గాంధీజీ 21 రోజులపాటు 'శక్త్యానుసార ప్రాయోపవేశం' చేశాడు. కస్తూరిబాగాంధి, బేగం అబుల్‌కలామ్ ఆజాద్, మహాదేవ్ దేశాయిగారల మరణాలు సంభవించినవి. 1944, మే 6-వ తేదీన మహాత్ముడు విడుదలైనాడు, 1944 జూలైలోనే మహాత్మా గాంధి బ్రిటిషుప్రభుత్వానికి సప్తసూత్రి కార్యక్రమాన్ని సూచించాడు. బ్రిటిషు ప్రభుత్వం దాన్ని నిరాకరించింది. తర్వాత హిందూ-ముస్లిం ఐక్యతను స్థాపించడానికి గాంధి, జిన్నా సంభాషణలు జరిగినవి. రాజకీయంగా నిరాశాభావం, నిష్ప్రయోజకత్వం అలముకొన్నవి, ఉత్తరోత్తరా, కేంద్రశాసనసభలో కాంగ్రెసు పక్షనాయకుడైన భూలాభాయి దేశాయిగారికీ, ముస్లింలీగ్ పార్టీ డిప్యూటీనాయకుడైన నవాబ్‌జాదా లియాకత్ ఆలీఖాన్‌గారికీ మధ్య సమాలోచనలు జరగడం, వాటికి మహాత్ముని ఉతలభ్యంకావడం తెలిసినసంగతే.

కేంద్రశాసనసభలో కాంగ్రెస్ పక్ష సభ్యులూ, ముస్లింలీగ్ సభ్యులూ ఒక ఒడంబడికను చేసుకొని ప్రభుత్వానికి పరాజయ పరంపర సంభవించేటట్లు చేశారు. భూలాభాయి, లియాకత్ ఆలీఖాన్‌గారల సూచనలు ఈ ఒడంబడిక ఫలితంగా జరిగినవే నని చెప్పవచ్చు.

తాత్కాలిక ప్రభుత్వస్థాపన విషయంలో భూలాభాయి దేశాయిగారు నవాబ్‌జాదా లియాకత్ ఆలీఖాన్‌గారు సంప్రతించుకొని ఒక ఏర్పాటుకు రాగలిగారు. ఈ తాత్కాలిక ఏర్పాటు యుద్ధానంతరం ఏర్పడే భారతదేశ భావిరాజ్యాంగ నిర్మాణాన్ని ఏ విధంగానూ బాధించనదనికూడా ముందుగానే నిర్ణయించుకున్నారు. వీరు ఉభయులు నిర్ణయించుకొన్న సూత్రాన్ని మహాత్మునికి తెలియజేశారు. మహాత్ముడు దాన్ని ఆమోదించాడు. భూలాభాయి దేశాయిగారు తమసూత్రాన్ని వైస్రాయి వేవెల్‌కు అందజేశారు. ఈ ఏర్పాటు భారతదేశానికి యుద్ధ సమయంలో మాత్రమే వర్తిస్తుందని స్పష్టీకరించారుకూడా. ఈసూత్రంలోని ప్రధానాంశం వైస్రాయి కార్యవర్గంలో కాంగ్రెస్‌కు, ముస్లింలీగుకూ సమాన ప్రాతినిధ్యం వుండాలన్నదే.

వైస్రాయి వేవెల్ లండన్‌లో పదిహారోజులపాటువుండి, దేశాయి లియాకత్ గార్ల సూత్రంపైనే ఆధారపడిన మరొక పథకాన్ని తెచ్చాడు.

భూలాభాయి లియాకత్ ఆలీఖాన్ గార్ల సూత్రంలో ముఖ్యంగా గమనించవలసిన అంశమేమిటంటే దాన్ని ఇటు కాంగ్రెసు, అటు ముస్లింలీగుకూడా ఆమోదించినవి. భావి రాజ్యాంగ నిర్మాణ సందర్భంలో ఉత్పన్నమయే వివాద గ్రస్త సమస్యలేమి అందులో లేవు.

తాత్కాలిక ప్రభుత్వానికి సంబంధించినంతవరకు క్రిప్స్ ప్రతిపాదనలలోని క్లాజ్ (బి) వివరాలను భూలాభాయి లియాకత్ సూత్రంలోని కొంతభాగాన్నీ, సర్వసామరస్య సంఘంసూచించిన ప్రతిపాదనలలో కొన్నిటిని క్రోడీకరించి వేవెల్ పథకాన్ని తయారు చేశారు. వేవెల్ ప్రతిపాదనలను గురించి ఎవరూ తీవ్రవిమర్శలు చేయకపోయినప్పటికీ, వైస్రాయి బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో "సవర్ణ హిందువులు" అనే మాటను ఉపయోగించినందుకు మహాత్మగాంధి, ఆయన సహచరులు తీవ్రమైన ఆక్షేపణలను తెలియజేశారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యీ ముఖ్యాంశాన్నే గాకుండా వేవెల్ ప్రతిపాదనలన్నిటినీ సమగ్రంగా పరిశీలించి చర్చిస్తుంది.

ఈ ప్రతిపాదనలు అంగీకరిస్తే వచ్చే అధికారాన్ని, వైస్రాయి కార్యవర్గ నిర్ణయసంఘ ఏర్పాటునూ, కొత్త ప్రభుత్వంలో వుండవలసిన సభ్యులనూ గురించి చర్చిస్తారు. భారతదేశ స్వాతంత్ర్య దృక్పథంలో కాంగ్రెస్ కోర్కెలను ఈ ప్రతిపాదనలు ఎంతవరకు సఫలం చేస్తున్నదీ ఆలోచిస్తారు.

వేవెల్ ప్రతిపాదనలు ఎంతవరకుసుఖంగా వున్నవో కాంగ్రెస్ నాయకులెవరూ ఇప్పటివరకూ ప్రకటించలేదు. జాతీయ దృక్పథంతో సమస్యా పరిష్కారానికి పూనుకున్నట్లయితే సర్వసమావేశం ప్రయోజనకరమైన పనిని చాలావరకు సాధించగలదని మహాత్ముడు మాత్రం ప్రకటించాడు. ఇది వరకన్నదూ జరగని పద్ధతిలో సర్వసమావేశం జరగడం అపూర్వమైన విషయమేనని సైతం గాంధిజీ అన్నాడు. భారతదేశ స్వాతంత్ర్య కాంక్షను వేవెల్ ప్రతిపాదనలు శాశ్వతంగా పరిష్కరించజాలవనీ, వివక్షతకి కొంతవరకైనా సంతృప్తికరమైన ప్రతిపాదనల ద్వారా తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణానికి జరిగేకృషికి కాంగ్రెస్ విముఖం కాజాలదనీ జవహర్‌లాల్ నెహ్రూ అన్నాడు. యుద్ధాంతంలోపుగా కాంగ్రెసు ఏనిర్ణయమైన ఉద్యమాన్ని ప్రారంభించదని సూచిస్తూ, ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించడం అవసరమని రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉద్గంపించాడు.

వైస్రాయి లేక రేడియో ప్రసంగంలో "సవర్ణ హిందువులు" అనేమాట ఉపయోగించినందుకు కాంగ్రెస్‌వారు ఎంత తీవ్రంగా ఆక్షేపిస్తున్నదీ ఇటీవల లార్డ్ వేవెల్ గాంధిలమధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్లను మహాత్ముడు చేసిన ఉత్తర ప్రత్యుత్తరాలవల్లను స్పష్టపడింది. ఈ అంశం మీద, సర్వసమావేశంలో పాల్గొనవలసిన మనుషులనే విషయంలో చీలికవచ్చే రాకపోవచ్చు:

కొత్తప్రభుత్వంలో కాంగ్రెస్ పాల్గొనడం సూత్రం వైస్రాయి "సవర్ణ హిందువులు" అనే మాటను సవరణచేయడం పైనే ఆధారపడివుంటుంది. హిందువులకు, ముస్లిములకు సమాన ప్రాతినిధ్యం స్థానాలు భూలాభాయి-లియాకత్ గార్ల ప్రతిపాదనను సరించి లీగ్-కాంగ్రెసులకు సమాన ప్రాతినిధ్యం అని చేర్చడం అవసరమని కాంగ్రెసువారు కోరబోతున్నట్లు కనిపిస్తుంది. ఒకవేళ ఇది జరగకపోతే, సవర్ణహిందువులకు ముస్లిములకు సమాన ప్రాతినిధ్యం అని వున్నప్పటికీ, కాంగ్రెస్ వారు సవర్ణేతర హిందువులను సైతం నామినేట్ చేయవచ్చునని వైస్రాయి సూచించవలసి, వుంటుంది. ఇది ఆస్థే పెద్ద చిక్కుగాదనే నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

విషప్రయోగంవల్ల హిట్లర్ మరణం?

అతడిఅంగరక్షకులలోఒకనికథనం

21-వ సైన్యకార్యాలయం, జూన్ 20: హిట్లర్ ఏవిధంగా మరణించిందీ స్వయంగా చూసిన వ్యక్తి ఒకడు ఇట్లా చెప్పాడు: 'హిట్లర్ బర్లిన్‌లోనే వైస్ చాన్సలరీలో చనిపోయాడు. ఇవా బ్రౌన్ కూడా అతనితో చనిపోయింది. ఏప్రిల్ చివరలోనే వీరిద్దరికీ వివాహం అయింది. మే 1-వ మరణించారు.

'నేను మొన్న ఫిబ్రవరిలో బెర్చ్‌టెస్‌గాడెన్ నుంచి వచ్చాను. ఆ భవనంలో బ్రౌనూ, హిట్లరూ ఉండే గదులు నేనెరుగుదును. ఈ రెండు గదులకూ మధ్య ద్వారబంధం ఉండంటారు. బ్రౌన్‌ను ఎవరూ ఫ్రాలీన్ బ్రౌన్ అని పిలిచేవారు కారు. ఎవ్ అనే వారు. నేను బర్లిన్ వచ్చాక ఏప్రిల్ 30-వ తేదీన ఒక అండర్ గ్రౌండ్ షెల్టర్‌లో చూశాను. ఆ వివరాలు విచారంతో ఉన్నవి. 'నేనిక్కడే చచ్చిపోతాను. ఇక్కడ్నించి కదలను' అంది. ప్రాలిన్ బ్రౌన్ అనిపిలిచి ఆమెను ఓదార్చ ప్రయత్నించాను. నన్ను నువ్వప్పుడు ఫ్రౌ హిట్లర్ అని పిలవవచ్చునన్నది.

బర్లిన్ పట్టుకి తుదిరోజులలో వైస్ చాన్సలరీలోని అంగరక్షకులను కూడా హిట్లర్ భూగర్భంలో 60 అడుగులలోనున్న ఏర్పరచుకొన్న కొట్టులోనుంచి పోనిచ్చేశారు. హిట్లర్ ఆకొట్లోనే నిద్రించేవాడు.

మే 1-న ఆకొట్లోంచి పోకూ నే నాతడిని చూశాను. కుర్చీలో కూర్చొని ఎడం చేతివేళ్లతో కుర్చీపై దరువు వేస్తున్నాడు. ఉన్నట్టుండి లేచిపోయి బ్రిగేడ్ ఫ్యూరర్ మాన్ భాదగ్గరకు వచ్చాడు. అతడు శాల్యూట్ చేసి కరచాలనం చేశాడు. 'ఏమిటి వార్తలు' అని అడిగాడు హిట్లర్ అనే నేను ఆశ్చర్యపోతి. అతని నోటివంటి విన్నమాటలు.

సాయంత్రం 5 గంటలకు ఆక్రాంతాలకు నేను మళ్లీ షెల్టరికి కొట్టులో ఎవరూ లేరు. అటూ ఇటూ చూడగా హిట్లర్ స్వంతఉద్యోగులలో ఒకడు కనిపించాడు. అతడు చాలా దీనంగా 'ఫ్యూరర్ చనిపోయాడు, కాలిపోతున్నాడు; అని అతడు అరుస్తున్నాడు. కొట్లోంచి అవతలికి వెళ్లి చూసేసరికి హిట్లర్ శవం. బ్రౌన్ శవం పక్కపక్కనే తగలబడిపోతున్నాయి. పట్టరాని దుర్వాసన వస్తోంది. హిట్లర్ శవం నల్లకిస్తులుగా పడివుంది. మోకాళ్లు కొంచెం పైకి

(రెండవ కాలం చూడుడు)

ఇటలీరంగంలో భారతసైనికుల పరాక్రమప్రదర్శనం
ఇటలీ విముక్తికి వీరిసహాయం అపారం

సి. ఆర్. కాంగ్రెస్ ప్రతినిధి ఎలా అవుతారు?

కార్యసంఘం ఆతనిప్రవర్తన విచారించవలెను

రాష్ట్రపతి ఆజాద్‌కు కాంగ్రెసువాది తంతి

మద్రాస్, జూన్ 21: పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసుప్రముఖుడు (విజయవోలు) శ్రీ ఇవటూరి చన్నమల్లి భాగ్యనారావుగారు నే డిచటినుంచి బొంబాయిలోని రాష్ట్రపతి మౌలానా ఆజాద్‌కు ఇలా తంతి పంపారు:

"సిమ్లాసభకు పిలవబడిన మద్రాస్ మాజీ ప్రధాని సి. రాజగోపాలాచారిగారు కాంగ్రెసుతరఫున ఎలా పోగలరని మద్రాస్ కాంగ్రెసువాదులు శంకిస్తున్నారు. ఈ విషయం కార్యసంఘంవారు ఆలోచించి, మూడేళ్లనుంచీ రాజగోపాలాచారిగారు కాంగ్రెసుపద్ధతిని ఖండిస్తూవచ్చినది గమనించి నిర్ణయం జేల్చి వెల్లడించవలసినదని కోరుతున్నాను."

వస్త్ర క్షామం

వితంతువులకు ఉపయోగించే 61 మెట్టూరిమల్లు దొరకకున్నది.

హిట్లర్ మరణం

(4 వ కాలం తరువాయి)

ముడుచుకొని ఉన్నాయి. బ్రౌన్ శవం బోర్లబొక్కుగా పడివుంది.

ఇద్దరి శవాలనుకూడా తెల్లగా నుగ్గుపట్ట గలిగాను. నా ఉద్దేశమేమంటే హిట్లరూ ఇవా ఇద్దరూకూడా న్యూరలీలోని జైల్యునిచే విషప్రయోగం చేయించుకొని ఉంటారని. ఆకందటి రాత్రిఆ వైద్యుడు హిట్లర్ పెంపుడుకుక్క అయిన బ్లాండీకి విషం పెట్టాడు. రష్యన్ లచేతులలో పడకుండా విషం పుచ్చుకొని చనిపోవాలనే హిట్లర్ అభిమతం. తన శవంశత్రువులచేతులలో పడకుండా చేయాలని అతడు తన స్వంతసేవకులకు ఉత్తరువు లిచ్చాడు.

హిట్లర్ ఇంకా సేపటికి చనిపోతాడనగా అతడి ప్రతినిధి మార్టిన్ బోర్మన్ గోరింగ్‌ను అరెస్టుచేయవలసిందని టెలిగ్రాంపంపాడు. గోరింగ్ మీద రాజద్రోహ నేరాలారోపించాడు.

ఇదంతా పరుగుతుండగా గోబెల్స్ హిట్లర్ కొట్టుపక్కనే ఉన్న తన కొట్లో గడ్డం చేతిలో పెట్టుకొని నిలబడి ఉన్నాడు.

ఖరీదుచేయబడ్డాయి గిరాకీ

ఆహారపదార్థాల ధరలు విపరీతంగా హెచ్చిపోయినందున చీటలకు, సామాన్యులకు గిరాకీగా ఉన్నవి. కూరలు సవాశేరు 0-8-0; వన్నె సవాశేరు 1-2-0 అమ్ముచున్నవి. ముక్కల దొరకవు.

సహాయము

తెనాలిపట్టణ అగ్నిబాధితుల సహాయార్థము నటకౌతంసస్థానం నరసింహారావుగారు రమబృందంతో సీప్రసాదాయం నాటకం ఆడి రూ. 300. లు సహాయ సంఘానికి ఇచ్చారు.

కావలెను

మేము తయారుచేసే కిండివరలు (యిండ్లలో వుపయోగించుకొనదగినవి) వైద్యమిల్లులకు కావలసిన యంత్రభాగములు వగైరాలను అమ్ముటకు కార్యము అనుభవముగల ఏజెంట్లు కావలెను. అనుభవములను, అర్హతలను, కోరే కనీస జీతభత్యములను తెలియపరచగా యీ క్రిందివారికి దరఖాస్తులు పంపవలెను.

భారత్ మెకానికల్ వర్క్సు,
ఆస్పిటలురోడ్డు, బెజవాడ.

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మక్కగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.
లక్ష్మమ్మ:—కాదక్కా! ఏమంటారూ! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారికొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అందుకే అగ్గ!
సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుడూ కొస్తుంటుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

ఆయిల్ ఎక్సుపెల్లర్లు
మరియు
వాటి విడిభాగములు మేము తయారుచేసి సిద్ధముగా సప్లయి చేయుదుము.
(శ్రేష్ఠమయిన పనితనము - ఖరీదు తక్కువ)
స్వయముగానాని, జాబుద్వారానాని వివరములు తెలిసికొనవచ్చును.
Messrs M. A. S. & COMPANY,
Badami Bagh (Lahore). Tel: "LATHE".

జే. డబ్ల్యు. డిపో వారి మెప్ టానిక్.
ఆహారంగానుఔషధంగానూ గుణం జేసేది.
మనమూలికాప్రభావం పసిపిల్లల ప్రాణ పంజరం
దీని ఉపయోగమున పిల్లలకారోగ్యంతోబాటు తల్లిదండ్రులకు సుఖనిద్రయుగల్గు.
ఏజెంట్సు, వి. యస్. నారాయణస్వాము పెద్దాపురము కాకినాడ
సబ్ ఏజెంట్సు, దక్షిణదేశానికి
కేశవరాం & కో., 356, తంబుచెట్టి స్ట్రీటు, మెడ్రాసు.

నీ భావి జీవితాన్ని గురించి బాగుగా ఆలోచించుకో!

ఇప్పుడు మీరు చేయు పనిపై మీ భావి జీవితం ఆధారపడివుంటుంది. కేవలం కాయ కష్టంతో తక్కువ జీతానికి తెలిసీ తెలియని పనిచెయ్యడానికీ, నైపుణ్యం చూపిన కొలదీ ఎక్కువ ధనం సంపాదించగల ధైర్యం యిచ్చే టెక్నికల్ ఉద్యోగాలు చెయ్యడానికీ బేరాలుతేడా కనిపిస్తుంది. మీరు మెట్రిక్యులేషన్ పరీక్షగాని, దానితో సమానమైన మరొక పరీక్షగాని ప్యాసయి వున్నట్లయితే పెద్ద జీతం సంపాదించే ఉద్యోగానికి సామర్థ్యం సంపాదించగలరు. యుద్ధం ముగిసిన తరువాత ప్రధాన పాత్ర వహించే అయిదు వృత్తులున్నాయి. నూతన భారత దేశంలో భావి వృత్తులు శోభాయమానం చేసుకోడానికి, మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని సంపాదించడానికి ఇప్పుడే మీరు అర్హత సంపాదించగలరు.

★ నిపుణులయిన తరిఫీదుదారుల దగ్గర ఉచితంగా శిక్షణ పొందగలరు.
★ మీరు చేరిన దినమందు సంపాదన ప్రారంభిస్తారు.
★ రక్షణ శాఖలలో మీ వుద్యోగం మీకు ఎక్కువ అనుభవాన్ని, నైపుణ్యాన్ని తెస్తుంది.
★ యుద్ధానంతరం ఏ పరిశ్రమలోనయినా మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం సంపాదించుటకు మీకు అర్హత వుంటుంది.

	జీతము.	శిక్షణ కాలములో (శిక్షణకు తీసుకొనబడినవారు)	శిక్షణ తరువాత (సైనిక శాఖలలో నియమించబడినప్పుడు)
ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్	(ఎ)	నెలకు రు. 59-4-0	నెలకు రు. 63 నుంచి
	(బి)	నెలకు రు. 44-4-0	రు. 94-14-0 వరకు
రేడియో మెకానిక్	(ఎ)	నెలకు రు. 59-4-0	నెలకు రు. 63 నుంచి
	(బి)	నెలకు రు. 44-4-0	రు. 94-14-0 వరకు
డ్రాఫ్ట్స్‌మెన్	...	నెలకు రు. 63-0-0	నెలకు రు. 78 నుంచి రు. 123 వరకు.
సర్వేయర్	...	నెలకు రు. 63-0-0	నెలకు రు. 78 నుంచి రు. 123 వరకు.

(ఎ) చేరినప్పుడు వయస్సు 17½ కు 30 కు మధ్య వున్నట్లయితే.
(బి) చేరినప్పుడు వయస్సు 17 కు 17½ కు మధ్య వున్నట్లయితే. 17½ సంవత్సరములు నిండిన విష్టట మొదటి ఆరునెలల శిక్షణకాలములో (ఎ) లోపలె జీతము వచ్చును.

ఎక్కలోలు కాకుండ తరిఫీతులోయున్న మెట్రిక్యులేట్‌లకు తరిఫీతు కాలమందు నెలకు రు. 45 లున్నూ, మెట్రిక్యులేట్‌లు కానివారికి నెలకు రు. 24 నుంచి రు. 26 వరకున్నూ పై అన్ని వృత్తులలో యివ్వబడును.

ఎక్కలోలు అయినవారికి జీతములోపాటు భోజనం, బస ఉచితం, వైద్యచికిత్స ఉచితం, యూనిఫాగమ్, బట్టలు, ఇంకా అనేక సౌకర్యాలు ఉచితం

విద్యా యోగ్యతలు. డ్రాఫ్ట్స్‌మెన్, అండ్ సర్వేయర్లు. అభ్యర్థులు సాధారణముగా మెట్రిక్యులేట్‌లు అయివుండాలి, మెట్రిక్యులేట్‌లు కానిచో, బాగా చదువు తెలిసి, ఈ వృత్తులలో తరిఫీతుయుండు సామర్థ్యం పొంద గలిగియుండవలెను.

ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ అండ్ రేడియో మెకానిక్స్. మెట్రిక్యులేషను పరీక్షగాని, దానితో సమానమైన మరియొక పరీక్షనుగాని, ప్యాసయినవారునున్నూ మెట్రిక్యులేషనుతో సమానమగు సైనిక విద్యాపరీక్షను ప్యాసుకాగల 9/10 జూన్ వారునున్నూ చేరగలరు.

వయస్సు. డ్రాఫ్ట్స్‌మెన్, అండ్ సర్వేయర్లు. మెట్రిక్యులేట్‌లు 16½ నుంచి 30 సం. వరకు. మెట్రిక్యులేట్‌లు కానివారు 17½ నుంచి 30 సం. వరకు. ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు, రేడియో మెకానిక్‌లున్నూ, 17 నుంచి 30 సం. వరకు.

శరీర దారుఢ్యము. ఆయా వృత్తులకు తగిన శరీర దారుఢ్యమున్నదో లేదోయని అభ్యర్థులు పరీక్ష చెయ్యబడుదురు. ఆ పరీక్షకు వారు అన్నివిధములా తగియుండవలెను.

ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్



రేడియో మెకానిక్



డ్రాఫ్ట్స్‌మెన్

సర్వేయర్

ఇప్పుడు పూర్తి వివరములు ప్రాస్పెక్టస్‌కు వ్రాయుడు.

ప్రొవిన్షియల్ పబ్లిసిటీ అండ్ రిక్రూటింగు ఆఫీసర్, టెక్నికల్ ట్రేయినింగుస్కీము C/o నేవల్ సర్విస్ లేబర్ ట్రిబ్యునల్, సుందర్‌మహల్, ఆప్రడ్ పోస్టు, మదరాసు.

AAA 1056

SUNSHINE
గ్లిక్సిన
సన్ షైన్ గ్లాక్స్
బిడ్డలను బలిష్టముగ చేయును
ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్.
బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు 244

అధ్యక్ష మధుర్ బాబు
శక్తి ఔషధాలయ, ఢాకా.
హెడ్ ఆఫీసు: ఢాకా (బెంగాల్) బ్రాంచీలు: ఇండియా, బర్మా అంతటను కలవు
మద్రాసు బ్రాంచి: 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ: శరీరమునకు బలము చేకూర్చి, ఊపిరితిత్తులు, నరముల నిర్మాణమును చక్కపరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తవిధగు ఊపిరితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. ఖరీదు శేరు రు. 10/- (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ: మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానములతో సేవించిన యెడల, నాడీ బలక్షయ వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్ల గాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతకు గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. ఖరీదు తులము రు. 32/-

3. వసంతకుసుమాకరరసము:
ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు రామబాణమువలె పనిచేయు అమోఘమైన శాస్త్రీయ చికిత్స. అతిమూత్రమును పోగొట్టును చక్కెరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. ఖరీదు 7 మాత్రలు రు. 4-3-6.

ప్రొప్రయిటర్లు:—అధ్యక్ష, మధుర మోహన్, లాల్ మోహన్, శ్రీ ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.



రొంప, గొంతునొప్పి, వీటితో సామాన్యదగ్గు ప్రారంభమవుతుంది. ఇందులో ప్రమాద మేముందని తగిన శ్రద్ధతీసుకొనరు. రాత్రి అంతా నిద్రలేక బాధపడినా నిర్లక్ష్యంచేస్తారు. అక్కడే ప్రమాదం. మన వూపిరి తిత్తులు అతిసున్నితమైన ధాతువులతో చేయబడుట వలన ఎడతెగని దగ్గును తట్టుకొనజాలవు.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా దగ్గు నివారించగలదని రుజువైన దివ్య ఔషధము. డాక్టర్లందరిచేత ఎన్నబడినది. దానిలోవున్న ప్రశస్తమైన మూలికలు దగ్గు మూలస్థానమును ప్రవేశించి అచ్చటి దోషమును తొలగించి దగ్గును పూర్తిగా నివారించు శక్తిగలవి.

ప్రమాదకరమైన వ్యాధి లక్షణములున్నప్పుడు మీ డాక్టరు సలహా తీసుకొనండి.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా
దగ్గును ప్రశమించి నివారించును
అలంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ, లిమిటెడ్, బరోడా
AL 258—Telugu
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

సురజీమల్స్ వజ్రములు
3 14, ఎస్ప్లనేడ్, మదరాసు.

బర్మారంగంలో ప్రాణాలు కోల్పోయిన పంజాబీ వీరుడు సుబేదార్ రామ్ సరూప్‌సింగ్. అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకు "విక్టోరియా క్రాస్" పతాకం ఇవ్వబడింది.



రాయల్ ఇండియన్ నేవీకి చెందిన భారతీయులు. విమానవిధ్వంసక శతఘ్నులలో మందు కూరుస్తున్న దృశ్యం.

ఒంగోలు వస్త్రవ్యాపారం

అధికార్ల తనిఖీ

ఒంగోలు, జూన్ 16: చీరాల టెక్స్టయిల్ కంట్రోలరు, నూలు కంట్రోలరు నిన్నను ఇక్కడికివచ్చి గుడ్డల సాపులను తనిఖీచేశారు. 'టేపు వస్త్రాలయం' లో బ్లాక్‌మార్కెట్ కరస్పాండెన్సు పట్టుకొన్నట్టూ, ఆ సాపు తాలూకు యింట్లో 2 శేర్ల మిల్లుసుడ్డను దాచినట్లూ తెలుస్తున్నది; గట్టుపల్లి బ్రదర్సు సాపుకుంచి మెట్టూరుముల్లు గజం 1 కి 1-3-0 (కంట్రోలు రేటు 0-9-8) చొప్పున తీసుకొని వస్తూండగా, అతని స్టేటుమెంటు తీసుకొన్నారు. అమ్మకం దారు కొట్టుకు తాళం వేసి పరారీ అయ్యాడు. టెక్స్టయిల్ కంట్రోలరు సాపు తెరవమని ఎన్ని కబుర్లుచేసినా లాభంలేకపోయినందున సాపుకు 'సీలు' వేశారు. చాలా సాపులు తణిఖీచేసి చీరాల వచ్చారు. మొదట సీలు వేసిన గట్టుపల్లి సాపును తనిఖీ చేశారు. బ్లాక్‌మార్కెట్ రికార్డును పట్టుకొన్నారు.

కంట్రోలు ఆఫీసరును ప్రశ్నింపగా వారిలా చెప్పారు: సీలు విషయంలో నాకు అనుమానం వుంది. తగినచర్య డిపార్టుమెంటువారే తీసుకొంటారు. ప్రతి సాపులోనూ అనేక రకాలయిన గుడ్డలు ఉన్నవి. సక్రమమైన ధరలకు అమ్మమని డీలర్సుకు హెచ్చరిక చేశాము. యిక ముందు సక్రమమైన ధరలకు అమ్ముతారని ఉద్దేశిస్తున్నాను. చేశిక్కినవారిమీద తీవ్రమైనచర్య తీసుకొంటాను అన్నారు.

వస్త్రాధికారి ఉత్తర్వులు

చీరాల, జూన్ 16: మిల్లువస్త్రాలు అమ్మే బోగుదారులకు చిల్లరవర్తకులకు చేనేతవస్త్రాలు అంటగట్టకూడదనిన్నీ, ఈ విధిని ఉల్లంఘించేవారి లైసెన్సు రద్దుజేసి జాబా వేయనున్నదని మద్రాసు రాష్ట్ర వస్త్రాధికారి ఇక్కడి వర్తకసంఘాలవారికి ఉత్తరం వ్రాశారు.

అద్దకం నిషేధం

బట్టలకు అద్దకం వేయరాదని నిషేధాన్ని సవరిస్తూ అద్దకం పనిచేయువారికి డీలర్లకు తాత్కాలిక పర్మిట్లు ఇవ్వబడునని నిన్నీ జనరల్ ఉత్తర్వుచేయ వీలులేదనిన్నీ వస్త్రాధికారి ఉత్తర్వు పంపారు.

జిల్లా చేనేతసభ

గుంటూరుజిల్లా చేనేత పంచమ వార్షిక సభ వచ్చేనెలలో జరుగును. గుద్దంటి శేషయ్యగారి అధ్యక్షతను 17 న ఆహ్వాన సంఘం ఏర్పాటైనది.

పట్ను చేనేతసంఘం

చీరాలపట్టణ చేనేత సంఘం 17 న ఏర్పాటైనది. అచ్చుల లక్ష్మణాచారి అధ్యక్షులుగనూ, పెంటయ్య వేంకటకృష్ణయ్యగారు కార్యదర్శులు, పడవల వేంకటేశ్వర్లుగారు కోశాధికారి మరి ఇద్దరితో కార్యసంఘం ఏర్పాటైనది.

పూరిపాలెం

చీరాలదగ్గర పూరిపాలెంలో ఎస్. వి. కేశవయ్యగారి అధ్యక్షతను సాయిబాబా ఉత్సవాలు జరిగినవి.

చేనేతసభ

జి. శేషయ్యగారి అధ్యక్షతన చీరాల చేనేతపనివార్ల సభ జరిగింది. అక్కల కోటయ్య, ప్రగడ కోటయ్యగార్లు ఉపన్యసించారు. మండపేటసభ తీర్మానాలను సభవారు ఆమోదించారు.

మదరాసు రేడియో

జూన్ 23 శనివారం

(వి. యు. యం, 211 మీ.) ఉ॥ 6-30, మ॥ 2-30 వై. తాతయ్య (క్లారియనెట్) మ॥ 2-10; సా॥ 5-30 యన్. చన్నకేశవయ్య. మ॥ 3-0 టాకీరికార్డులు. సా॥ 7-15 టి. పి. రాజగోపాలన్. రా॥ 8-0 జి. యన్. బాలసుబ్రహ్మణ్యం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 6 50 గీతావళి. సా॥7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 డి. వంచాపకేశన్ (ఫిడేలు) సా॥ 6-0 ఏ. ఆర్. కృష్ణన్. రా॥ 8-0 మదరాసులోవలె. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 21:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలా ఆఫీసువెల 58-0-0 59-8 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి తెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సుతో సహా) రు. 138-0-0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-కి 19-4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడారేరి 95-0-0, 105-0-0: అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగలది 190-0-0. పత్తి: కాన్పురు 52-6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (బిల్లరధర) 53-8-0 పెట్టా బంగారు తులం 79 6 0. వీసువెండి తులము 100-కి (రెడి) 137-12- తులం వెండి 1-కి 1-7-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూన్ 20

వెండి వ్యాపారం మందంగా నుండూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25¼	25¼
వాయిదా	25⅛	25⅛

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు బొన్సు 1-కి

హాజరు	పౌ. 8-12-3	పౌ 8-12-3.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూన్ 20:

వేరుసెనగలు కొరొమాండల్ పప్పు – ఇండియా, తూర్పుకోస్తా పరుకు టన్ను 1 కి నామమాత్రం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 30-15-0	పౌ. 30-15-0

కిటో పప్పుకోస్తా పరుకు టన్ను 1 కి నామమాత్రం

	పౌ. 30-15-0	పౌ. 30 15-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూన్ 20

న్యూయార్కు దూది: జూలై 22.98, 22.98 ఆక్టోబరు 22.83 /22.82 డిసెంబరు 22.76 / 22.76 జనవరి 22.73 / 22.73 మార్చి 22.67 / 22.67 మే 22.62 / 22 62 జూలై 22.48 / 22.48 అక్టోబరు 21.79 / 21 79 డిసెంబరు 21.79 / 21.79.

మిడ్లింగ్ కోటు	24 43
అక్టోబరు [illegible]	[illegible] 85
[illegible]	[illegible] 78

అక్టోబరు వాయిదా

నేటిప్రారంభపు ధర	22 82
నిన్న [illegible]	2 87
నేటి [illegible]	3 82
నిన్న	2 77

మద్రాసు ప్రెసిడెన్సీలో సబ్ ఏజెంటు గుమాస్తాలు ఇంటర్లకు మంచి కమీషనులు, కాంట్రాక్టరులు కావలెను. వివరములకు:-The Indo-Financial Transportation Corporation, Delhi

EDUCATIONAL
ఎస్. ఆర్. ఆర్. కాలేజి
బెజవాడ.
1945 జూలై 5-వ తేదీ తెరవబడును.
ఇంటర్మీడియేట్
1. మాథమాటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ
2. మాథమాటిక్స్, అకౌంటెన్సీ, బ్యాంకింగు
3. అకౌంటెన్సీ, బ్యాంకింగు, ఎకనామిక్ జాగ్రఫీ
4. ఇండియన్ హిస్టరీ, బ్రిటిషు హిస్టరీ, బ్యాంకింగు
5. ఇండియన్ హిస్టరీ, బ్రిటిషు హిస్టరీ, లాజిక్.
ప్రవీణుల సలహాక్రింద, ఆటలకు, దేశీయ వ్యాయామములకు మంచి వసతులు—ట్యూటోరియల్ పద్ధతిలో వ్యక్తిగతమైన శ్రద్ధ—అనుభవము గల స్టాఫు—ప్రతిసంవత్సరం మంచి ఫలితములు.
ప్రవేశములు 20-6-1945 నుండి ప్రారంభం.
పి. శ్రీనివాసాచారి,
ప్రిన్సిపాల్.

CATARACT
Try Dekon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, world-wide reputed and tested. Success guaranteed Particulars free, Price Re. 3/- postage A. 12
KAMALA WORKS AP),
Panchpota. BENGAL.

ఇండియన్ గ్లోబ్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(హెడ్డాఫీసు: బొంబాయి.)
జీవితము - అగ్ని - నౌక - మోటార్ - ప్రమాదముల
భీమావ్యాపారము నిర్వహింపబడును.
ప్రిన్సిపల్ ఏజన్సీలకు దరఖాస్తులు కావలెను. నిజముగా పనుర్దశతో పనిచేయువారికి మంచి లాభకరమయిన మరకులు.
బ్రాంచి ఆఫీసు:
310/11- లింగిచెట్టి వీధి, మదరాసు.
బ్రాంచి మేనేజరు:
త్రికందాన శివాజి.



చాకలి మళ్లీ పాడు చేశాడు!
—అన్నిటికీ ధరలు మండిపోతున్నయి
మరి యీ విధంగా వాడిని చేయటం సాగనిచ్చారా, మీ యిల్లు గుల్లచేస్తాడు. బాగా ఆలోచించండి—యిప్పటి ధరలతో—వాడు చింపే బట్టలను మరల కొనాలంటే ఎంత అవుతుందో! బట్టలు చెడగొట్టటానికి వాడు అవలంభించే పద్ధతులను యిక మనము సాగనివ్వకూడదండీ. అవి కేవలం మనకు నష్టమైనవి—యిప్పుడు ఆ పద్ధతులు అనవసరంటానా. ఎందుచేతనంటారా—సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధానంతో దుస్తులను చాలాబాగా వుండేటట్లు వుతుక్కొన వచ్చును. ఇది చాల సులువైన మార్గం—బండకేసి బాదటం, గట్టిగాకొట్టటం—యిటువంటివేమీ అక్కరలేదు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు బట్టల మురికిని తొలగించి, చాకలాడికంటె యెక్కువ తెల్లగాను, శుభ్రంగాను చేస్తుంది—పైగా ఒక్కనూలు పోగుకూడా చెడగొట్టదు. ఈ స్వల్ప విషయములను మీ పని మనిషికి బోధపరచి, అన్ని దుస్తులు ఇంటివద్ద సన్‌లైటుతో వుతుక్కోటంవల్ల చక్కగా బట్టలను చాలకాలము మన్నునట్లు చేసుకొని డబ్బుకూడా ఆదాచేసుకుంటూ వుండవచ్చు.
మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి
1. గుడ్డలను బాగా తడపండి. 2. తరువాత సబ్బు బట్టపట్టండి. మరీ మురికిగావున్నచోట సన్‌లైటు బాగాపట్టించవలెను. 3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతికేసినాని కఱ్ఱతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికి నంతటిని వస్త్రమునుండి వదల్చును. 4. మురికి అంతయు పోయేటట్లు బట్టలను బాగా వుసమండి. బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బు పట్టించుట అవసరము.
సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును
SUNLIGHT SOAP
LEVER BROTHERS (INDIA) LIMITED





ప్రతిసరుకును తెక్కువ వాడుకోండి
—మీకుమీరే స్వయం సహాయం చేసుకుంటూ ఇండియాకు సహాయపడండి
ఇండియాలోని పేదప్రజలకు సరకు లభించడం నిమిత్తం మీరు సరకులను త్యాగంచెయ్యండి, ప్రస్తుతం దేశంలో సప్లయిలకేమి, అవి రచాణా అగునట్లు పనిచెయ్యవలసిన వారికేమి అమిత బాధగావున్నది. ఎవరూకూడా అసలు సరుకునే పొందకుండా చెయ్యకూడదు. అందుచేత ప్రతివారూ తమ అవసరాన్ని కొంత తగ్గించుకొంటే, అందరికీ సరకులు అందగలవు. అసలేలేక బాధపడువారుందురు. ఇది దేశభక్తిలో కూడినపని.
క్లుప్తంగావున్నయెడల మిగిలే డబ్బును మీరు ప్రయోజనం చేసుకుని, సుఖంగా అనుభవించండి. వాడకం ఎంత తగ్గించినట్లయితే అంత డబ్బు మిగులు. అదాచేసుకొనే నిమిత్తం క్లుప్తంగా సరకును వాడుకొనడం అలవాటు చేసుకోండి.
కాగితం రద్దుచెయ్యకు. చిన్నముక్క లుకూడవాడు. పాత కవరులను తిరిగి ఉపయోగించు.
విందులు యివ్వడం తగ్గించు.
ఆహారం క్లుప్తంగావాడు. దేశంయెడల చెయ్యవలసిన విధి, యిది.
ట్రంకు టెలిఫోనుపై సంభాషణలు ఎక్కువగా చెయ్యకండి.
పిల్లలకొరకు ఆటవస్తువులను బాగుచెయ్యి. కొత్తవికొనకు.
ధారం వృథా చెయ్యకు. ఇదికొరతగాను ప్రియంగాను వుంది.
మరుసుపెగంలో, పితిమీరిన బయట్లతో, పరిగా గాలిలేకుండా చేసి పైర్లు చెడగొట్టకండి.
మితవ్యయంతో కొరతను జయించు
సాధ్యమైనంతవరకు పనికొనవద్దు
ఇండియా ప్రభుత్వపు సమాచారం, బ్రాడ్ కాస్టింగు శాఖవారి ప్రకటన